విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 15,జనవరి 2024

నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నాడు నేడు రేపు అంటూ ప్రకటనలకే పరిమితమై కాలయాపన జరుగుతున్న నేపథ్యంలో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు జల్లుతున్న రాష్ట్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా భోగి రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ను మరియు డీఎస్సీ నోటిఫికేషన్ నేడు రేపు అంటూ వివిధ పత్రికల్లో వచ్చిన ప్రకటనలను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి అనంతపురం బుక్కరాయ సముద్రం మండలంలో భోగిమంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్‌జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ అధ్యక్షులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పరిష్కరించడం లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విఫలం చెందారని, మేగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ,ఎన్నికల సమయంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని నిరుద్యోగులును నమ్మించి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.35 లక్షల పోస్టుల భర్తీ భర్తీ చేసిన పాపాన పోలేదని రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోన్ని ఖాళీ పోస్టుల శ్వేత పత్రం విడుదల చేయలన్నారు.ఎన్నికల సమయంలో ముఖ్య మంత్రి నేను ఉన్నాను నేను విన్నాను అధికారంలోకి రాగానే ప్రభుత్వ శాఖల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తానని చెప్పి ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి నిరుద్యోగ యువతరం మోసం చేశారని జాబ్ క్యాలెండర్ పేపర్లకే పరిమి తమైన తప్ప ఆచరణలో ఏ విధమైనటువంటి ఉద్యోగాలు భర్తీ జరగలేదని డీఎస్సీ విషయంలో నిరుద్యోగ యువతరం మోసం చేసారని అన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యా య పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎగ్జిటిలతో అదనపు తరగతులు నిర్వహిస్తూ డీఎస్సీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేయడంతో పాటు జాతీయ విద్యా విధానం పేరుతో ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదంటూ మంత్రులు వెల్లడించడం నిరుద్యోగులు అవమానించడమే అని నిరుద్యోగ యువత వేలాది రూపాయల ఖర్చు పెట్టుకుని డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తుందని డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాపితంగా అనేక ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ముఖ్యంగా విద్య, వైద్య, ఆర్థిక శాఖలో ఖాళీ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బి కే ఎస్ నాయకులు చందు, రాజేష్, ఖలేందర్, నూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలకు ప్రతిరూపం విశాలాంధ్ర

విశాలాంధ్ర-కూడేరు: విశాలాంధ్ర దినపత్రిక వాస్తవాలకు ప్రతిరూపము అని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బి.గోపాల్ పేర్కొన్నారు. ఆదివారం కూడేరు లోని విఘ్నేశ్వర కాలనిలో రైతు సంఘం నాయకులతో కలిసి విశాలాంధ్ర 2024 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ప్రజల పక్షాన నిరంతరము ప్రజా సమస్యల పైనే వాస్తవాలు రాస్తూ 1952 సంవత్సరము నుండి నేటి వరకు దినదిన అభివృద్ధి చెందుతూ ప్రజల పక్షాన ధీటుగా నిలబడిన ఏకైక పత్రిక అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల సమస్యల పైన స్పందించడం తోపాటు వాటి సమస్యల పరిష్కారానికి నిరంతరము పోరాడుతోందన్నారు. ఎప్పటికప్పుడు తాజా వార్తలు సేకరిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. కూడేరు విశాలాంధ్ర విలేఖరి చకారి ఎర్రి స్వామి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా సహాయ కార్యదర్శి మనోహర్, కమిటీ సభ్యులు రమణ, సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, నాయకులు కాసిం పీరా, వెంకటేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ నాయకులు కామ్రేడ్ పెద్దన్న మృతి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : సీపీఐ(ఎంఎల్) సీనియర్ నాయకులు కామ్రేడ్ సి.పెద్దన్న అనారోగ్యంతో ఆదివారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న ఐదుకల్లు రవీంద్రనాథ్ ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణ స్వామి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డిలు పెద్దన్న భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీనియర్ నాయకుడను కోల్పోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి వి కె కృష్ణుడు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

చీకటి పాలనను తరిమికొడదాం

విశాలాంధ్ర-రాప్తాడు: నాలుగేళ్లుగా రాష్ట్రానికి పట్టిన పీడ,కీడుని,చీకటి పాలనను వచ్చే ఎన్నికల్లో తరిమికొడదామని టీడీపీ నాయకులు అన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆదివారం రాప్తాడు టిడిపి నాయకులు భోగి పండుగ సందర్భంగా నాలుగేళ్లలో సీఎం జగన్ తెచ్చిన ప్రజా వ్యతిరేక జీవో కాపీలను భోగిమంటల్లో వేసి తగలబెట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారంలో వెళ్తుందన్నారు. ఆ చీకటి పోయి వెలుగులు నింపాలనే సంకల్పంతో భోగి మంటలు వెలిగించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి, మాజీ కన్వీనర్ సాకే నారాయణస్వామి, మరూరు గోపాల్, గంగలకుంట కృష్ణ, వంపు ఇంద్ర, గేట్ సత్తి, రామనేపల్లి రాము, అంజనప్ప, వెంకటేష్, దండు నరేంద్ర పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో పంచాయతీ కార్యదర్శి మృతి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కంబదూరు మండలం కొత్త ఇపార్సపల్లి లో ఆదివారం ఉదయం విద్యుత్ షాక్ తో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి (28) మృతి చెందారు. సంక్రాంతి పండుగ పూట ఇంట్లో నీళ్లు ఖాళీ కావడంతో కరెంటు మోటార్ పెట్టడానికి స్విచ్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. షాక్ తగిలిన వెంటనే ప్రశాంతి వెనుక భాగంలో ఉన్న సిమెంట్ తొట్టపై పడింది. మెదడు భాగం లో తీవ్రగాయం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. కన్న కూతురుకి విద్యుత్ షాక్ తగిలిందని తెలుసుకున్న కుటుంబ సభ్యులు కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకొస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందింది. కంబదూరు మండలం తిమ్మాపురం పంచా యతీ ఓబుగానపల్లి సచివాలయం-2లో పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న ప్రశాంతి బీఎస్సీ కంప్యూటర్స్ కోర్స్ చేసింది.ఎంతో ఉన్నత ఆశయంతో ఉద్యోగంలో చేరి కుటుంబ పోషణ సాగిస్తున్న సమయంలో మృత్యువు వెంటాడ డంతో కుటుంబంలో విషాదం నెలకొంది.జరిగిన సంఘటనను తలుచుకుని తల్లిదండ్రులు అశ్వర్థ నారాయణ, రామలక్ష్మి కన్నీరు మున్నీరయ్యారు. కంబదూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత కంటి ఆపరేషన్ ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని గాంధీ కట్ట వద్ద ఈనెల 25వ తేదీన ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత కంటి ఆపరేషన్లు మెగా వైద్య శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించబడును. కంటి పరీక్షలు, నిర్వహించి అతి తక్కువ ధరకు అద్దాలు, ఉచితముగా మందులు పంపిణీ చేస్తామన్నారు. కంటి పరీక్షలు విచ్చేసిన వారికి భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకునే వారం దరూ రెండు ఫోటోలు, వారి మొబైల్ నెంబర్, ఆరోగ్యశ్రీ కార్డు,ఆధార్ కార్డ్ తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు. ఆపరేషన్లు చేయించుకునే వారందరికీ బస్సు సౌకర్యం, భోజనం,వసతులు పూర్తి ఉచితంగానే కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాల కొరకు క్రింది నంబర్లకు సంప్రదించగలరు సిపిఐ పట్టణ కమిటీ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ 9010681228,నాగేంద్ర 7075977747,ఉమా గౌడ 9491888100, శ్రీనివాస్ యాదవ్ 9640458 658, శ్రీరాములు 8897124693. ముఖ్యంగా కంటి పరీక్షలు నిర్వహించే స్థలం తాడిపత్రి పట్టణంలోని గాంధీ కట్ట వద్ద నెహ్రూ పార్క్ లోని వాటర్ ట్యాంక్.

ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ బాబుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శిగా నియమితులు అయిన వి.రమేష్ బాబును ఆదివారం ఆయన మిత్రులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించి ఉరవకొండలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రమేష్ బాబు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. రమేష్ బాబును సన్మానించిన వారిలో ఆయన మిత్రులు కృష్ణ, నూర్, నాగేంద్ర తదితర మిత్రులు పాల్గొన్నారు.

రైతులకు శాపం భూ యాజమాన్య చట్టం

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ఏపీ భూ యాజమాన్య చట్టం రైతులకు శాపంగా మారిందని తక్షణమే రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలో భోగిమంటల్లో భూయాజమాన్య జీఓ కాపీలను దహనం చేశారు.ఆయన మాట్లాడుతూ భూ యాజమాన్య హక్కులను నిర్ధారించడానికి ఆర్డీవో, జేసీ కోర్టులు పనిచేస్తున్నాయని, తాలూకా జిల్లా స్థాయిలో సివిల్ కోర్టులు సైతం ఉన్నాయని గుర్తుకు తెచ్చారు. అలాంటప్పుడు ప్రత్యేక చట్టం ద్వారా ల్యాండ్ టైటిల్ నిర్ణయించడానికి రెవెన్యూ అధికారులను నియమించడం కేవలం పేద ప్రజల వ్యవసాయ భూములను అధికారంలో ఉన్న పెద్దలు కబ్జా చేయడానికేనన్నారు.ఇలాంటి చట్టాలు రాజ్యాంగ విరుద్ధమని ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయస్థానాలే కీలకంగా ఉన్నాయన్నారు. వాటిని పక్కనపెట్టి ల్యాండ్ టైటిల్ కి ఒక రెవెన్యూ అధికారిని జిల్లా స్థాయిలో నియమిస్తే సామాన్య ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందన్నారు. దీని వల్ల ప్రజలందరికీ నష్టం జరుగుతుందని ల్ నిరసన తెలుపుతున్నామన్నారు.ఈ చట్టం ఎంత ప్రమాదకరమైందో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ సహాయ కార్యదర్శి నాగరాజు, మండల కార్యదర్శి రవీంద్ర, సిపిఐ శాఖ కార్యదర్శి నల్లప్ప, రైతు సంఘం పుల్లారెడ్డి, వార్డు మెంబర్ మల్లికార్జున, రామాంజనేయులు, బ్రహ్మయ్య, మధు, శ్రీరాములు, పరశురాముడు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : అన్నదాతల హక్కులను హరించి వేస్తున్న.. ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్యం చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని గుజ్జల సరళ దేవి నగర్ లో ఆదివారం భోగి మంటలలో జీవోలో కాపీలను దగ్నం చేస్తూ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి నిరసనను వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిబంధనలను అతిక్రమిస్తూ.. చీకటి జీవులను తీసుకొస్తూ.. నిరంకుశత్వ పరిపాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో ప్రజలు తీర్పును ఇస్తారని పేర్కొన్నారు.భూ యాజమాన్య చట్టాల జీవోలను భోగి మంటలను దగ్ధం చేసి ప్రభుత్వానికి జ్ఞానోదయం అయ్యేలా.. అన్నదాతలందరూ నిరసనను వ్యక్తం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మల్రిస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్, వంశీ, సిపిఎం నాయకులు శ్రీనివాసరావు, ఈశ్వర్ ,మధు ప్రసాద్, నారాయణస్వామి వలి రాముడు, పెద్దన్న, శేఖర్, మారుతి, బాబా, శ్రీనివాసులు,కాశీల్,సురేష్ పాల్గొన్నారు.

రాప్తాడు : పేదలకు శాపంగా మారిన భూయజమాన్య

చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.బాషా, శీనా, మౌలాలి, గౌస్, రవి, రైతు సంఘం నాయకులు నారాయణస్వామి , నాయుడు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కూడేరు : మండల కేంద్రంలోని కూడేరులో ఆదివారం జీవో నెంబర్ 512న భోగిమంటల్లో కాల్చి వేచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోపాల్, మనోహర్, రమణలు ,మండల కార్యదర్శి నారాయణమ్మ, సహకార్యదర్శిపీరా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు మండలం లో సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి మరియు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సనప నీళ్ల పాల రామకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రములో భగత్ సింగ్ కాలనీలో సిపిఐ ఆఫీసు ముందర సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు,జె, మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన దుర్మార్గమైన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ జి వో కాఫీ లను భోగి మంటల్లో వేసి దగ్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బండారి శివ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి బి.రామాంజనేయులు, రైతులు ఆదెన్న, ఈశ్వరయ్య, ఓబులేసు, కొండన్న, శేషు, సుంకన్న, పద్మక్కతదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : పట్టణంలోని రంగప్ప కాలనీ లో సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య ఆధ్వర్యంలో ఆదివారము కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని జీవో కాఫీలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణరెడ్డి, కార్యదర్శి వి.టి.రామాంజినేయులు, సిపిఐ మండల కార్యదర్శి ఎ.నాగరంగయ్య, సురేష్, పుల్లయ్య, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : రైతులకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన దుర్మార్గమైన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో తరిమెలలోజి వో కాఫీలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో స్వర నాగప్ప,వజ్రగిరి శ్రీనివాసులు,ఆదెన్న పుల్లయ్య, నాగరాజు,తిరుపాలు,అనిల్‌కుమార్,మబ్బాషా,ఆనంద్, నరేష్, అన్వేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సహకరిస్తే పొత్తుకు రెడి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

విశాలాంధ్ర - గుంతకల్ : పట్టణ సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ బిజెపిని ఓడించడానికి దేశంలో ఇండియా కూటమి ఏర్పాటు చేసిన తరహాలోనే రాష్ట్రంలో టిడిపి,సిపిఐ, సిపిఎం, జనసేన,కాంగ్రెస్ పార్టీలు ఏకమై వైఎస్ఆర్ పార్టీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీలు అన్నీ బలమైన కూటమిగా ఏర్పడి వైసీపీ ని తరిమి కొట్టాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల్చడానికి జగన్మోహన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని జగదీష్ విమర్శించారు. టిడిపి నాయకత్వంలో ప్రతిపక్ష కూటమి ఏర్పడితే సిపిఐ పార్టీ కూడా అనంతపురం జిల్లాలో అనంతపురం పార్లమెంట్ స్థానానికి లేదా ఒక అసెంబ్లీకి పోటీ చేయాలని జిల్లా పార్టీ కార్యవర్గం నిర్ణయించి రాష్ట్ర పార్టీకి నివేదిక పంపిందని జగదీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి మహేష్,పట్టణ కార్యదర్శి గోపీనాథ్,పట్టణ సహాయ కార్యదర్శి గౌస్,రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు.

జయహొ బీసీ సదస్సు విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: బీసీల ప్రగతి తెదేపాతోనే సాధ్యమని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి జయహెూ బిసి కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 17న జయహెూ బీసీ సదస్సు అయిదవ రోడ్డు లోని సాయిబాబా గుడి దగ్గర జరుగుతుందన్నారు.మహిళలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో దాసరి శ్రీధర్, నారాయణ స్వామి యాదవ్, దేవల్ల మురళి, సిమెంట్ పోలన్న,మారుతి కుమార్ గౌడ్, పోతుల లక్ష్మీనరసింహులు, కుంచేపు వెంకటేష్, గోపాల్ గౌడ్,జేయం భాష, కడియాల కొండన్న, మల్లికార్జున, పుల్లన్న, మురళి, చెరుకూరి సుధాకర్, సూరి, తదితరులు పాల్గొన్నారు.



రాయలచెరువులో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-యాడికి : యాడికి మండలం పరిధిలోని రాయల్ చెరువు గ్రామంలో సర్పంచ్ తలారి అరుణ నాగేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గులతోనే సంక్రాంతి పండుగకు ప్రత్యేక కళ వస్తుందని తెలిపారు.అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ చెరువు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు
అనంతపురం, తాడిపత్రి డివిజన్
విద్యుత్ అధికారులకు,శ్రేయోభిలాషులకు,సంక్రాంతి శుభాకాంక్షలు
జె.ఉదయ్ భాస్కర్ AE/D1/TDP
డి.వీరాంజనేయులు AE/D2/TDP
సుదర్శన్ రెడ్డి ఏ.ఈ తాడిపత్రి రూరల్ అనంతపురం జిల్లా
వి.నరసింహులు ఏ.ఈ పెద్దపప్పూరు (మం) అనంతపురం జిల్లా

తాడిపత్రి మండల ప్రజలకు
ఉపాధి కూలీలకు,అధికారులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
రంగారావు ఎంపిడిఓ తాడిపత్రి(మం) అనంతపురంజిల్లా
జిలాన్ బాషా ఈవోఆర్డీ తాడిపత్రి(మం) అనంతపురంజిల్లా
పంచాయతి కార్యదర్శులు, ఉపాధి హామీ ఎ.పి.ఓ
ఈ.సి.లు,టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు సిబ్బంది
తాడిపత్రి (మం),అనంతపురం జిల్లా

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 15,జనవరి 2024

భోగిమంటల్లో జీవో కాపీలు దగ్ధం

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే.వి రమణ

విశాలాంధ్ర-ధర్మవరం: భూ హక్కుల చట్టం-2022 జీవో కాపీలను భోగి పండుగ సందర్భంగా పట్టణంలోని గూడ్స్ షెడ్ కొట్టాల యందు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి రమణ ఆధ్వర్యంలో దగ్ధం చేస్తూ తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2022 భూ హక్కుల చట్టం అమలు జరిగితే రైతులు, ప్రజలు, కార్మికులు అనేక రకాల కష్టాలకు ఇబ్బందులకు గురి అవుతారని ప్రభుత్వం పై మండిపడ్డారు. అంతేకాకుండా రైతులు ఆ స్థలాలను అమ్ముకోవడానికి, కొనడానికి, వారి పిల్లలకు దానవిక్రయం చేయడానికి కూడా అవకాశం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూమి యొక్క ఆస్తులను అమ్ముకోవడానికి, కొనడానికి రిజిస్ట్రేషన్ అధికారి అనుమతి తప్పనిసరి ఉండాలని, ఒకవేళ టిఆర్వో అధికారి ఏమైనా అభ్యంతరాలు చెప్పగలిగితే, రైతులు, ప్రజలు వారి ఆస్తులపై పూర్తి హక్కు కోల్పోవడం జరుగుతుందని, తిరిగి ఆస్తులపై హక్కులు రావాలంటే హైకోర్టు అనుమతి తప్పనిసరి ఉండాలని తెలిపారు. ఆ విధంగా హైకోర్టు అనుమతి కోసం ప్రతి ఒక్కరూ హైకోర్టు వెళ్లాల్సి వస్తుందని, ఎంతమందికి అది సాధ్యమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనాలోచిత జీవోలను విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు. అటవీ రక్షణ పేరుతో జీవోలు తీసుకురావడం జరుగుతోందని, దాని వలన రైతులు సాగు చేస్తున్న భూమిపై హక్కులు కోల్పోవడం జరుగుతోందని బాధని వ్యక్తం చేశారు. కాబట్టి రైతులకు, ప్రజలకు, కార్మికులకు ఉపయోగపడేటట్లు వారి జీవన విధానాలు మెరుగుపడేటట్లు జీవోలు ఉండాలే తప్ప, నష్టం కలిగించే విధంగా ఉంటే రాబోయే కాలంలో రైతులు, ప్రజలు, కార్మికులు తగిన విధంగా ప్రభుత్వాలకు గున పాటం చెపుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల జీవన అభివృద్ధికి తోడ్పడేలా దోహదపడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీరాములు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల నాయకత్వం కోసం పటిష్టంగా పనిచేద్దాం

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర - కదిరి : బీసిలందరం ఏకతాటి పైకి రావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం బి.సి.లు ఎదుర్కొంటున్న సమస్యలపై నాగరాజు అధ్యక్షతన ఎన్జీవో హెూంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముందుగా మహాత్మా జ్యోతి రావ్ పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసిన అనంతరం వేమయ్య యాదవ్ మాట్లాడుతూ మనమంతా సామాజిక న్యాయం త్యాగాలకు సిద్ద పడితే ఉన్నత శిఖరాలకు చేరవచ్చన్నారు. మనలో మార్పు, మన ఆలోచనలో మార్పు వస్తే అన్ని రంగాల్లో ముందంజలో ఉంటామని మనోధైర్యంగాముందుకు సాగుదామని పేర్కొన్నారు.బిసి కులగణన, చట్ట సభల్లో రిజర్వేషన్లు, బీసీ జనాభా దామాస ప్రకారం ప్రభుత్వ,ప్రైవేటు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ప్రమోషన్లలో రిజర్వేషన్లు,స్థానిక సంస్థల్లో బిసిలరిజర్వేషన్లు, బిసిలపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలపై పలువురు పలువురు మాట్లాడారు. ఈకార్యక్రమంలో బీసీ పెద్దన్న, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, బత్తల వెంకటరమణ, రామచంద్ర, అంపావతి గోవింద్, సంపంగి గోవర్ధన్, వెంకటేష్,తాలూకా పరిధిలోని బిసి నాయకులు పెద్ద ఎత్తున హాజరై రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేశారు.

మండలంలో మంత్రి కి విశేషస్పందన

విశాలాంధ్ర-రొద్దం : మండలంలో నాలుగో రోజు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం కలిపి మరువపల్లి, కలిపి, శేష సాపురం, బూదిపల్లి, పిరోపాల, కొత్తపల్లి, పెదమంతురు, చెరుకూరు, లక్ష్మణ్ పల్లి, తిమ్మాపురం, చినమంతూరు, దండేపల్లి గ్రామాల్లో ప్రవేశించగానే మహిళలు హారతులతో డప్పుల వాద్యాలతో బాణసంచా పేల్చుకుంటూ పూల వర్షం కురిపిస్తూ విశేష స్పందన స్వాగతం పలి కారు. ఆమె సందర్భంగా మాట్లాడుతూ మన అన్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ చెప్పని హామీలు కూడా అమలుపరుస్తున్నాడని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందారు. నన్ను పెనుగొండ నియోజకవర్గం సమన్వయకర్త గా నియమించారని, జరగబోవు 2024 ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరో కుమారు ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, జెడ్పిటిసి పద్మ అక్కులప్ప, స్వచ్ఛంద రాష్ట్ర డైరెక్టర్ బి. నారాయణ రెడ్డి, కన్వీనర్ తిమ్మయ్య, నియోజకవర్గస్థాయి నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ ని వదిలి టీడీపీ లో చేరిన యువత

విశాలాంధ్ర - నల్లచెరువు : మండలంలోని బాలెపల్లి తాండాకు చెందిన వైసీపీ కి చెందిన వారు సుమారు 30మంది యువకులు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా టీడీపీ లో చేరిన వారికి కండువా కప్పి కందికుంట పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైళ్లల్లో తనిఖీలు నిర్వహించిన జిఆర్పి పోలీసులు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం రైల్వే జంక్షన్‌లో వచ్చే ప్రతి రైలును ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధర్మవరం జిఆర్పి రైల్వే పోలీసులు, జి ఆర్ పి సి ఐ నాగరాజు ఆధ్వర్యంలో రైతుల భోగిలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈనెల 22న అయోధ్యలో రాముని ప్రతిష్ట ఉన్నందున పగటిబందీగా ఎటువంటి సంఘటనలు జరగకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా భోగి సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా కూడా రైల్వేటేషన్లోని పార్సల్ సర్వీస్ కార్యాలయం కూడా క్షుణ్ణంగా వారు పరిశీలించారు. రైళ్లల్లో ప్రయాణించే ప్రయాణికుల దగ్గర గల లగేజ్ను కూడా తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ అనుమానాస్పద వ్యక్తులు ఉంటే వారి ద్వారా వివరాలను కూడా సేకరించడం జరుగుతుంది. జి ఆర్ పి పోలీసులను ఈ కార్యక్రమాల పండుగ వేడుకలు, జనవరి నెల వరకు ఈ తనిఖీలు తప్పనిసరిగా నిరంతరం ఉంటాయని జిఆర్పి.సి ఐ. నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపి కుమార్ తో పాటు జిఆర్పి సిబ్బంది పాల్గొన్నారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్ట్... రూ.8100 స్వాధీనం

విశాలాంధ్ర-ఎన్‌పికుంట: మండల పరిధిలోని పెడబల్లి పరిసర ప్రాంతాలలో ఆదివారం కోడిపందాలు ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ. 8100 స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ ఎన్.వి రమణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పెడబల్లి పరిసర ప్రాంతాలలో కోడిపందాలు జరుగుతున్న సమాచారంతో 11 మందిని అరెస్టు చేసి రెండు కోడిపుంజులు, ఐదు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నామని నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు ఎస్ ఐ ఎన్ వి రమణ వివరించారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శిని విమర్శించే స్థాయి ప్రకాష్ రెడ్డికి లేదు

విశాలాంధ్ర-ధర్మవరం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను విమర్శించే సాయి ప్రకాష్ రెడ్డికి లేదు అని ధర్మవరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలను మధు వెల్లడిస్తూ...రామకృష్ణ ఏమి చేశారు? ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అని అన్నావు మీ ఊరుకు రోడ్డు వేసింది రామకృష్ణ కాదా? నీవు ఇప్పుడు ఎమ్మెల్యే గా ఉన్నా కూడా మీ ఊరికి రోడ్డు వేయలేదు..... నేను ఎమ్మెల్యేగా ఉంటూ చాలామంది పేదలకు ఇల్లు పట్టాలు ఇచ్చావని ఎలా అంటున్నావు అని నిలదీశా రు. రామకృష్ణ 1994-99లొనే కొన్ని వేలమందికి ఇంటి పట్టాలు ఇచ్చారు తెలుసుకో ప్రకాష్ రెడ్డి.... పీఏబీఆర్ కింద ఉన్న 49చెరువులకు నీళ్లు తెచ్చింది రామకృష్ణ తెలుసుకో .. అదేవిధంగా పిఎబిఆర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కి 10 టీఎంసీల నీరు ఇవ్వాలని రామకృష్ణఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పోరాటం చేసి జైలుకు వెళ్లారు? ఆ ఉద్యమ ఫలితంగా జీవో కూడా వచ్చింది అన్న విషయం తెలుసుకుంటే మంచిదిఅని దుయ్యబట్టారు.రామకృష్ణ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏమి చేశారో నీకు తెలియక పోతేనీ పక్కన తిరుగుతున్న నాయకులను అడిగి తెలుసుకోవాలని మండిపడ్డారు .ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ జిల్లాలో కమ్యూనిస్టులు ఉద్యమం నడిపారు అని, అప్పటి జిల్లా కలెక్టర్ బదిలీని ఆపాలని, అర్హులైన పేదలకు ఇల్లు పట్టాల ఇవ్వాలని రామకృష్ణ జైలుకు వెళ్లారు అని గుర్తు చేశారు. నీ చరిత్ర ఏమి వుంది ప్రకాష్ రెడ్డి? జిల్లాకు వచ్చిన జాకీ పరిశ్రమ పంపించేశావ్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి అని,తట్ట బుట్ట సర్దుకుంటూ ప్రకాష్ రెడ్డి వెళ్ళిపోతే బాగుంటుంది.

నాసిన్ అకాడమీతో 5 వేల మందికి ఉపాధి కల్పన

- ఐఆర్ఎస్,ఐపీఎస్,ఐఏఎస్‌ల శిక్షణ కేంద్రం
- ఈనెల 16న ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జిఎం.శేఖర్

విశాలాంధ్ర-గోరంట్ల : దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఐఆర్ఎస్ శిక్షణా కేంద్రం శ్రీ సత్య సాయి జిల్లాలోని గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద దాదాపు 1400 కోట్లతో ముసలి తర్వాత కష్టం ట్రైనింగ్ సెంటర్ అకాడమీ ప్రపంచ ప్రమాణాలతో నిర్మించడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ధన్యవాదాలు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ప్రధాని నరేంద్ర మోడీ నాసిన్ అకాడమీ ని ప్రారంభిస్తున్న సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ తో కలసి ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లపై ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాసిన్ అకాడమీ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే గ్రీన్ ఫీల్డ్ ఇన్స్టిట్యూట్‌గా నిర్మాణం పూర్తి దశకు చేరుకుని చరిత్రకు ఎక్కుతుందన్నారు, ప్రత్యక్షంగా పరోక్షంగా ఐదు వేల మందికి ఉపాధి కల్పన రావడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం రైల్వే లైన్ కూడా సర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంపై కేంద్రం ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని తెలిపారు, ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ఇద్దరు కేంద్ర ఆర్థిక శాఖ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఇతర పార్టీ ప్రముఖులు ఇతర అధికారులు హాజరు కావడం జరుగుతుందన్నారు. విభజన హామీల్లో భాగమే నాసిన్ సంస్థ నిర్మాణం బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం.శేఖర్... విభజన హామీల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ నాసిన్ అకాడమీ దాదాపు 500 ఎకరాలలో మొదటి దశలో 900 కోట్లతో నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని కేవలం 16 నెలల కాలంలోని దేశంలోని అత్యున్నత ప్రమాణాలతో ఐఆర్ఎస్ ఐపీఎస్ ఐఏఎస్‌లకు ట్రైనింగ్ శిక్షణతో పాటు ఆడిట్, జిఎస్టి, నార్కోటిక్ తదితర శాఖలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. వెనుకబడిన శ్రీ సత్య సాయి జిల్లాలో నాసిన్ అకాడమీ రావడం అదృష్టమని అతి తక్కువ కాలంలోనే నిర్మాణం పూర్తి చేసుకోవడం తోపాటు 16న ప్రధాని నరేంద్ర మోడీ వచ్చి ప్రారంభించడం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు హసనాపురం చం నిటి, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సీనియర్ నాయకులు పిడి పార్థసారథి, అసెంబ్లీ కన్వీనర్ మేదర్ శ్రీనివాసులు, ఆదర్శ కుమార్, మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని చిత్తుగా ఓడిస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం : కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తో పాటు పలువురు ధర్మవరంలోని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ యొక్క శుభాకాంక్షలు తెలియజేశారు. కదిరి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఇటీవలే భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిని కలవడం జరిగిందని ప్రసాద్ తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ సంయుక్తంగా వైఎస్సార్సీపీని చిత్తుచిత్తుగా ఓడిస్తామని వారు తెలిపారు. ఇందుకు కదిరి నియోజకవర్గం తరపున నిరంతరము మేము సైనికుల పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. పండుగ శుభాకాంక్షలు తెలిపిన చిలకం మధుసూదన్ రెడ్డి.... రాష్ట్ర ప్రజలకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి భోగి,సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ కూడా సుఖశాంతులతో ఉండాలని, ఆ దేవుని ఆశీస్సులతో కుటుంబాలు మరింత జీవన అభివృద్ధి పొందాలని తెలిపారు. అదేవిధంగా గత నాలుగున్నర సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షాల మీద రాష్ట్ర ప్రజల మీద ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చి, దౌర్జన్యాలు, అరాచకాలు చేయడం దారుణమని, రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని, ఇప్పటికే రాష్ట్ర ప్రజలు జనసేన తెలుగుదేశం పార్టీకి పై మొగ్గు చూపుతున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి పరాజయం తప్పదని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కదిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్న మొత్తాల పొదుపు సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉమ్మడి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా చిన్న మొత్తాల పొదుపు సంఘమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు అధికార పూర్వకంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు కమిటీని విడుదల చేస్తూ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా భీమశెట్టి కృష్ణమూర్తి-ధర్మవరం, కార్యదర్శిగా శ్రీనివాసులు- హిందూపురం, కోశాధికారిగా చలపతి-కదిరి, ఉపాధ్యక్షులుగా పని రాజ్, కట్ట వెంకటేష్ శెట్టి, నాగభూషణం, ప్రభాకర్ గుప్తా తో పాటు 15 మంది సభ్యులను ఎన్నుకోవడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పొదుపు సంఘం ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విధ్వంసకర పాలన

విశాలాంధ్ర-ధర్మవరం:గత నాలుగున్నర సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విద్వం శకర అరాచక పాలన కొనసాగుతుందని, మరో వంద రోజుల్లో ప్రజా రంజక ప్రభుత్వం రాబోతోందని టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పనీకుమార్, పరిసే సుధాకర్, పురుషోత్తం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా భోగి పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాల సందర్భంగా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక జీవో కాపీలను భోగి మంటల్లో నాయకులు దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో భీమనేని ప్రసాద్ నాయుడు, రాళ్లపల్లి షరీఫ్, అంబటి సనత్, మారుతి స్వామి, బోయ రవిచంద్ర, షీలా మూర్తి, బొట్టు కృష్ణ, కరెంటు ఆది, పల్లపు రవీంద్ర,కేశగాళ్లశ్రీనివాసులు, అద్ర మహేష్, తోట నారాయణ స్వామి, టైలర్ గోపాల్,గంగాధర్,ఎన్బికె హరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథ కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో భోగి పండుగ రోజున వేదమంత్రాలు, భక్తాదులు, ఆలయ కమిటీ, ఉభయ దాతల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగాగోదా రంగనాథ స్వామి కళ్యాణం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణోత్సవ శాశ్వత ఉభయ దాతలుగా వ్యవహ రించిన దాశెట్టి పద్మావతి దాశెట్టి సుబ్రహ్మణ్యం లకు ఆలయ ఈవో వెంకటేశులు, అర్చకులు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపి, ఘనంగా సత్కరి ంచారు. తదుపరి ఈ వేడుకలు శాశ్వత ఉభయ దాతల సహకారంతోనే నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. దాదాపు 600 మంది భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా కమిటీ వారు నిర్వహించారు. అనంతరం సాయంత్రం మోహిని ఉత్సవములో స్వామి వారు పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గంజికోట శ్రీధర్ బాబు, కిషోర్ బాబులు వ్యవహరించడం పట్ల ఆలయ చైర్మన్, ఆలయ ఈవో ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తెలుపుతూ ఉభయ దాతలను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యక్షులు కుండా చౌడయ్యతో పాటు ఆలయ డైరెక్టర్లు, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

16న లేపాక్షికి ప్రధాని రాక

విశాలాంధ్ర-లేపాక్షి: భారత ప్రధాని నరేంద్రమోది ఈనెల 16వ తేదిన లేపాక్షి ఆలయంను 'సందర్శించడానికి విచ్చేయనున్నారు. ప్రధానితో పాటు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ నజీర్‌అహమ్మద్, కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ రానున్నట్లు సమాచారం. అందులో భాగంగానే ఆదివారం ఉదయం నుంచి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డియస్పీ కంజాక్షన్లు ఏర్పాట్లుపై లేపాక్షిలో సుడిగాలి పర్యటన చేసారు. లేపాక్షిలోని నంది విగ్రహం సమీపంలో మూడు హెలిప్యాడ్ స్థల చూశారు. అదేవిధంగా ఆలయంలోని పరిసరాలు, అవసరాలపై తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీసారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు సమీక్షించి దిశనిర్దేశం చేసారు.

ఎమ్మెల్యే టికెట్ వడ్డెరలకు కేటాయించాలి

విశాలాంధ్ర-నల్లమడ: తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పుట్టపర్తి నియోజకవర్గంలో వడ్డెర జాతి కులస్తులు అధిక శాతం ఉండటం తో టీటీడీ టికెట్ వడ్డెర కులస్తులకు కేటాయించాలి అనంతపురం జిల్లా ఉమ్మడి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు మల్లెల జయరాం పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రము లోని నాగలకట్ట వద్ద పల్లపు జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం లో ఎక్కువ శాతం వడ్డెరలు వుండటంతో పాటు అధిక శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీ లు వుండట వలన ఈసారి రాబోయే 2024 వ సంవత్సరం లో ఎన్నికల్లో టీడీపీ టికెట్ వడ్డెర లకు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేస్తూ చంద్రబాబు నాయుడు ను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అమడగూరు, ఓడిసి, నల్లమాడ వడ్డెర సంఘం నాయకులు రామప్ప, కిష్టప్ప, రమణ,చెంద్రాయుడు, శ్రీరాములు, వెంకటేష్, నారాయణ స్వామి, తదితర లు పాల్గొన్నారు.

ఘనంగా కళ్యాణోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయంలో భోగి పండుగ సందర్భంగా ఆలయంలో భక్తాదులు, దాతలు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవ వేడుకలు అర్చకులు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణోత్సవాన్ని ఆలయ కమిటీ, దాతలు,దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వందల సంఖ్యలో భక్తాదులు పాల్గొని స్వామివారికి అర్చనలు చేసి పూజలు కూడా నిర్వహించారు.అనంతరం వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మేటికుల కుళ్లాయప్ప, దత్త శివ, శంకర సంజీవులు, గుడ్డటి రామాంజనేయులు, వాలంటరీ అధ్యక్షుడు ఒక నాగరాజు, మాతృమండలి, అధిక సంఖ్యలో భక్తాదులు, తదితరులు పాల్గొన్నారు.





విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 15,జనవరి 2024

నాయక్ ఘటన విషాదాంతం

విశాలాంధ్ర-అమడగూరు : స్థానిక మండల పరిధిలోని దాదెంవారిపల్లి తాండా కు చెందిన వెంకటరమణ నాయక్ ఈనెల 7వతేదీన ఇంటి నుంచి భయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై స్థానిక పోలీస్ స్టేషన్ లో అదే రోజు వెంకటరమణ నాయక్ కనపడుటలేదని పిర్యాదు చేశారు.పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.అయితే 13వ తేదీ శనివారం కర్ణాటక రాష్ట్రం మల్లేపల్లి సమీపంలోని అడవిలో వెంకటరమణ నాయక్ దారుణ హత్యకు గురైనాడు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు మృతుడు వెంకటరమణ నాయక్ తోపాటు లోకోజుపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు బాబు,మరో ఇద్దరు వ్యక్తులు కలిసి వెంకటరమణ నాయక్ ను హత్య చేసి పెట్రోల్ పోసి కల్చివేసినట్లు తెలిపారు. విషయం తెలుసుకిన్న ఆంధ్ర కర్ణాటక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని హత్యపై ఆరా తీశారు.హత్యకు కారకుడైన బాబును కర్ణాటక లోని పాతపాళ్యం పోలీసులు అరెస్ట్ చేశారు.వెంకటరమణ నాయక్ మృతదేహాన్ని పోస్టు మార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.బంధువులు కుటుంబ సభ్యులు గిరిజన సంఘం నాయకులు మృతుని కుటుంబానికి న్యాయం చేసేవరకు అంత్యక్రియలు చేయకూడదని దాదాపు మూడు గంటలు పాటు రోడ్డు పై బైటాయించి ఆందోళన చేశారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు మూడే ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ మృతుని కుటుంబానికి హత్యచేసిన బాబు ఆస్తులను మృతుని కుటుంబ సభ్యులు పేర్లు పై రాయాలని అలాగే ప్రభుత్వం నుంచి హత్యకు గురైన గిరిజనలకు వచ్చే 8 లక్షల రూపాయలు వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం నుంచు వచ్చే అన్ని రకాల సదుపాయాలు రావాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్టీ కమీషన్ కు పిర్యాదు చేశామని రెండు మూడు రోజుల్లో భాదిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.చివరికి పెద్ద మనుషులు బంధువులు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు.యస్ఐ బలరామయ్య ఎలాంటి ఘర్షణలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

ఇంటిల్లిపాది సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్ష
జిల్లా ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : సంక్రాంతి పండుగ పురస్కరిం చుకుని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటిల్లిపాది సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించు కోవాలని ఆకాంక్షించారు. చట్ట వ్యతిరేక కార్యక లాపాల జోలికెళ్ల కుండా భోగి ,మకర సంక్రాంతి, కనుమ లను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

ఇస్మా చట్టం జిఓ కాపీలు దగ్ధం

విశాలాంధ్ర-రొద్దం : స్థానిక మండల కేంద్రంలో ఆదివారం అంగనవాడి కార్యకర్తలు ఆయాలు తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని గత 34 రోజులుగా సమ్మెలో భాగంగా ఈరోజు ప్రభుత్వం విడుదల చేసిన ఎస్మా చట్టం జీవో రెండు పత్రులు ను అంగన్వాడి కేంద్రం ముందు సిఐటి యుజిల్లా కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో భోగి మంటలలో దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు జయమ్మ, సెక్టార్ లీడర్లు అనిత, అరుణ, ఆదిలక్ష్మి, నర్మద, నవిత, పరిమళ, గంగమ్మ, మంజు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-ఆత్మకూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మంచి ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందజేశారు. మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, వాల్మీకి సాధికారత ఉపాధ్యక్షుడు కందుల ఓబుళపతి, మండల తెలుగు యూత్ అధ్యక్షుడు అంకే ఆనంద్, ఎస్టీ సెల్ గుజ్జల వెంకటేష్, పెద్ద లక్ష్మమ్మ, చిన్నమ్మ, చిట్టెమ్మ, రామదాసు, గ్యాస్ శీనా తదితరులు పాల్గొన్నారు.

భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతం కావాలని పూజలు

విశాలాంధ్ర-ఉరవకొండ: కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ ఉరవకొండ మండలం బుదగవి సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొడపాటి రామానాయుడు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వడ్డ ఆంజనేయులు,జిల్లా కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, యువజన కాంగ్రెస్ పార్టీరాష్ట్ర కార్యదర్శి పోస రాము, వజ్రకరూరు మండల కన్వీనర్ పందికుంట శ్రీకాంత్ వర్మ, దేవరాజ్, కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

లీలావతి వృద్ధాశ్రమం పరిశీలన

విశాలాంధ్ర-యాడికి: మండలం పరిధిలోని రాయలచెరువు గ్రామంలో గల లీలావతి వృద్ధాశ్రమాన్ని యాడికి సీఐ నాగార్జున రెడ్డి, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పరిశీలించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి వారి ఆరోగ్యం పై ఆరా తీశారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి, విక్రమును అభినందిస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామాంజనేయులు, కానిస్టేబుల్ విష్ణు భగవాన్, సూర్యుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసీపీని సాగనంపుదాం

విశాలాంధ్ర-ఆత్మకూరు : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ పాలనను సాగనం పుదామని ఆత్మకూరు టిడిపి మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం ఆత్మకూరులో జగన్ ఇచ్చిన హామీల జీఓలను భోగిమంటల్లో వేసి నిరసన తెలిపారు. సీఎం జగన్ అరాచక పాలన నుండి విముక్తి కలగాలని కోరుకున్నామన్నారు. మాజీ కన్వీనర్లు మనోరంజన్, పిల్లల వేణుగోపాల్, వెంకటనారాయణ, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు గడిపూడి నారాయణస్వామి, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండి పరుశురాం, కందుల ఓబులపతి, రాజారమేష్, ఎస్టీ సెల్ వెంకటేశులు, సీనియర్ నాయకుడు నరసింహప్ప బొమ్మయ్య, లక్ష్మీదేవమ్మ, చెన్నమ్మ, రామదాసు, గ్యాస్ శీను, ఎస్సీ సెల్ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటికి డి.హీరేహాళ్ గ్రామస్థులు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల కేంద్రానికి చెందిన వైసిపి నాయకులు ఏపిఐఐసి ఛైర్మెన్, వైకాపా ఎమ్మెల్యే మెట్టు గోవిం దరెడ్డిని కలుసుకోవ డానికి ఆదివారం మం డల కేంద్రం నుండి అధిక సంఖ్యలో రాయ దుర్గంకు తరలివచ్చారు. ఈ సందర్భంగా మెట్టు స్వగృహ ంలో ఆయనన్ను కలిసి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు రాయదుర్గంకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రహంతుల్లా, సింగాడి జగదీష్,జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ఉళెప్ప, సర్మస్‌వలీ, హనుమంతరెడ్డి, నల్లబండ్ల వద్రప్ప, శివారెడ్డి, సింగాడి మంజు, బోయ నాగ, హీరేహాళ్ వన్నూరుస్వామి, గుండా(గంగాధర), నాగలాపురం గన్నిగౌడ, శివకుమార్, గంగిరెడ్డి, అంజిరెడ్డి, ఎంపిటిసి మహేష్, దాద, నాగరాజు, గౌవిసిద్ధ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సిఐని కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-యాడికి : యాడికి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వచ్చిన నాగార్జున రెడ్డిని యాడికి మండల టిడిపి నాయకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ నాగార్జున రెడ్డితో టిడిపి నాయకులు పలు విషయాలపై మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు అనే వివక్ష లేకుండా చూడాలని కోరారు. సీఐ మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు లేకుండా చూసే బాధ్యత మీ పైన కూడా ఉంటుందన్నారు, ఏ సమస్య ఉన్నా పోలీసులకు తెలియజేయాలని టిడిపి నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి చరన్, దడియాల ఆది, మధురాజు, ఆదినారాయణ, నరసింహా చౌదరి, నీలకంఠ, నారాయణస్వామి, విక్రమ్ తదితర టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

దళితులు అన్ని వర్గాల్లో వెనకంజ

కందికుంట ఆధ్వర్యంలో 50 కుటుంబాలు పార్టీలో చేరిక

విశాలాంధ్ర-తనకల్లు: మండల కేంద్రంలోని దళితవాడకు చెందిన యాభై కుటుంబాలు కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న కందికుంటకు ఎస్సీ కాలనీవాసులతోపాటు పార్టీ శ్రేణులు బాన సంచాలతో డప్పులతో పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కందికుంట మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా నా రాజకీయ జీవితంలో పేద బీద బడుగు, బలహీన వర్గాల పార్టీ అయిన తెలుగుదేశం పార్టీని గెలిపించాలనే కోరిక యువతతో పాటు అన్ని వర్గాలలో ఉందనేది అర్థమవుతుందన్నారు. మనం చైతన్యవంతులమయ్యాం. పదిమందిని చైతన్యవంతులను చేసి 2024 ఎన్నికల్లో ఏర్పడే తెలుగుదేశం ప్రభుత్వంలో కదిరి నియోజకవర్గాన్ని భాగస్వామిని చేయడం మన బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కదిరి భాగస్వామ్యతే అభివృద్ధి ఏమిటో సంక్షేమం ఏమిటో చూపిస్తామన్నారు. రాష్ట్రంలోనే కదిరిని మొదటి స్థానంలో అన్ని రంగాలలో నిలిపే బాధ్యత తీసుకుంటామన్నారు. మీ కష్టాలు చూసా కన్నీళ్లు చూశా బాధలు చూసా ఐదు సంవత్సరములకు ఒకసారి అభ్యర్థిని మార్చి పబ్బం గడుపుకోవాలనే ప్రతిపక్ష పార్టీ ఎత్తుగడను గమనించాలన్నారు. రాష్ట్రంలో ఎస్సీలపై జరిగిన అరాచకాలు ఉదాహరణకు మద్యంపై వీడియో వీడియో తీసిన యువకుడ్ని ఉదయాన్నే చంపివేసిన ఘటన చిత్తూరు జిల్లాలో జరిగిందన్నారు. డాక్టర్ సుధాకర్ ఇంకా చెప్పుకుంటూ పోతే అనేక సంఘటనలు దళితులపై జరిగాయని గుర్తు చేశారు ఎస్సీ, ఎస్టీ, బీసీలు డబ్బు మధ్యానికి లొంగుతారనే భావన ప్రతిపక్ష పార్టీలో ఉందని,ఈ విషయాలపై అవగాహన చేసుకుని లొంగకుండా మనకు అందుబాటులో ఉండి మన కష్టాలను తీర్చే నాయకులను ఎన్నుకోవాలన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరం అన్నారు. అనంతరం యువ నాయకుడు కిషోర్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పలువురికి కందికుంట వడ్డించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, రాజారెడ్డి, ఆనంద రెడ్డి, మహిళా నాయకురాలు సరోజమ్మ, శోభ, ఇందిరా, మాజీ ఎంపీటీసీ బాలప్ప, ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్, చిన్నప్ప, చంద్రప్ప, కడవల ప్రసాద్ రెడ్డి , మహబూబ్ బాషా, దస్తగిరి, అరటికాయాల రవి, వాల్మీకి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ కి ఏపీ లో పర్యటించే హక్కు లేదు

కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జి నరసింహులు

విశాలాంధ్ర - గోరంట్ల : భారత ప్రధాని మోడీకి ఆంధ్రప్రదేశ్ లో పర్యటించే నైతిక హక్కు లేదనీ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జి పాలసముద్రం నరసింహులు విలేకరులకు తెలిపారు. ఈనెల 16న పాలసముద్రం వద్ద గల ఏర్పాటు అవుతున్న నా సన్ అకాడమీ ప్రారంభోత్సవానికి వచ్చే నైతిక హక్కు మోడీకి లేదన్నారు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తానని తిరుపతి వెంకన్న సాక్షిగా మాట ఇచ్చి మాట తప్పినాడనీ ,మా పాలసము ద్రం గ్రామ ప్రజలు దాదాపు 500 ఎకరాలను నాసన్ కు భూమిఇస్తే రైతులకు సరియైన నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఈ విషయము మేము గతంలో శంకుస్థాపన చేసినప్పుడు ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకెళ్తే రైతులను అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. తర్వాత వచ్చిన కేంద్రమంత్రికి దేవాన్ష్ చౌహన్ కి మరియు అధికారులు కూడా విన్నవించిన ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.కావున భూములు ఇచ్చిన రైతులందరినీ పిలిచి సన్మానించవ లసిందిగా కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. దక్షిణ భారతదేశంలో రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఇంకా పూర్తికాని ఇంకా దాదాపు 30 శాతం పనులు పెండింగ్ లో ఉన్న కూడా నాసన్ ను ప్రారంభించి మోడీ ప్రధానమంత్రి స్థాయిని దిగజారుస్తున్నారన్నారు. మోడీఎన్ని కుయుక్తులు పొందిన ఆంధ్రప్రదేశ్ లో నోట కంటే తక్కువ ఓట్లు ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజలు మోడీకి బిజెపికి గుణపాఠం చెప్పబోతున్నారన్నారు. కావున ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇచ్చి పాలసముద్రం ప్రజలకు న్యాయం చేసిన తర్వాత మిగిలిన 30 శాతం పనులు పూర్తి అయిన తర్వాత నాసన్ ను ప్రారంభించవలసిందిగా కాంగ్రెస్ పార్టీ తరఫున మేము డిమాండ్ చేస్తున్నామన్నారు.

ట్రస్టు కు భవనాలను కేటాయిస్తాం

విశాలాంధ్ర-గుడిబండ: కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన ధర్మస్థళ శ్రీ మంజునాథ స్వామి వారి గ్రామీణాభివృద్ధి ట్రస్టు వారు మడకశిర నియోజకవర్గాన్ని దత్తత తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి శ్రీ ధర్మస్థళ గ్రామీణాభివృద్ధి ట్రస్టు సభ్యులు వీరేంద్ర హెగ్డే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో గుడిబండ గ్రామ పంచాయతీ సర్పంచ్ కరుణాకర్ గౌడ్ స్పందిస్తూ వెనుకబడిన మడకశిర ప్రాంతంలోని ఐదు మండలాలను దత్తత తీసుకోవడం చాలా శుభ పరిణయంని హర్షం వ్యక్తం చేశారు, శ్రీ ధర్మస్థళ గ్రామీణాభివృద్ధి ట్రస్టు కార్యాలయాన్ని గుడిబండ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే మిగిలిన నాలుగు మండలాలకు మధ్యలో గుడిబండ మండలం ఉంటుందని అందుకు అవసరమైన స్థలాన్ని, భవనాలను గ్రామ పంచాయతీ తరుపున ట్రస్టుకు అందిస్తామని తెలిపారు.

వైసీపీ నుండి టిడిపిలోకి వలసల పర్వం

విశాలాంధ్ర-కదిరి: తాలూకా పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు టీడీపీ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఆయన నివాసంలో నల్లచెరువు మండలం బాలేపల్లి తండాలో 30 కుటుంబాలు, కదిరి మండలం పట్నం గ్రామానికి చెందిన గౌరి బాయ్ తో పాటు 20 కుటుంబాలు, తలుపుల పూల బజారులోని 50మంది వైసీపీ కి చెందిన వారికి టీడీపీ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ అధికారం వచ్చే విదంగా ప్రతి ఒక్కరు నేటి నుండి సైనికుడిలా పని చేసి చంద్రబాబు నాయుడున్ని మరో మారు ముఖ్యమంత్రిని చెయ్యాలని ఆయన పిలుపు నిచ్చారు.

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండలం పరిధిలోని బండ్లపల్లి బైరాపురం పంచాయతీ లోనే పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎర్రవల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాసులు సతీమణి రంగమ్మ అనారోగ్యం కారణంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె అక్కడేకు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతురాలికి పూలమాలనేసి నివాళులు అర్పించి అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామంలో మరో టిడిపి సీనియర్ నాయకుడు మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. అనంతరం మండల పరిధిలోని బైరాపురం పంచాయతీ బైరాపురం గ్రామంలో హరిజన రామప్ప సతీమణి గంగ రత్నమ్మ అనారోగ్యం బారిన పడడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా బైరాపురం గ్రామానికి చెందిన ఈశ్వరప్ప మృతి చెందడంతో ఆయన కుమారుడు నరసింహులు మనోధైర్యాన్ని చెప్పి వారి కుటుంబానికి సైతం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు క్రిష్టప్ప, కేశప్పలు, మాజీ ఎంపీటీసీలు సురేష్ నాయుడు, వెంకటరామప్ప, ప్రస్తుత సర్పంచ్ రవి, టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, కేశప్ప, ఓబుల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, చెన్నారెడ్డి, శంకరప్పలు పాల్గొన్నారు.

బుక్కపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మారుతి ప్రసాద్

విశాలాంధ్ర-బుక్కపట్నం : సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండల కేంద్రంలో ఆదివారం వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు వంశీ ,గంగిరెడ్డి అధ్యక్షతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గంగిరెడ్డి సాక్షి, బత్యాల పవన్ కుమార్ విశాలాంధ్ర, గౌరవ సలహాదారులుగా వార్త వంశీ, షామీర్, శ్రీనివాసులు ప్రజాశక్తి, బుక్కపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మారుతి ప్రసాద్ ఆంధ్రజ్యోతి, ఉపాధ్యక్షులు జీవన్ గణేష్ సూర్య, ప్రధాన కార్యదర్శి మాల్యవంతం మారుతి ప్రసాద్ రాజ్ న్యూస్, ట్రెజరర్ ప్రశాంత్ కుమార్ ఆంధ్రప్రభ, జాయింట్ సెక్రెటరీ విజయ రంగ గరుడ న్యూస్, కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి వైయస్సార్ టీవీ, గొర్ల రవికుమార్ సూర్య, రాజేష్ కుమార్ నిఘ, చైతన్య నాగరాజు టీవీ 8, సాయికుమార్ వార్త తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

41 రోజుల కటోర దీక్షతో అయ్యప్పల ఇరుముడి

విశాలాంధ్ర-అమడగూరు :స్థానిక మండల కేంద్రంలోని అయ్యప్ప మాలధారణ స్వాములు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస కటోర దీక్షతో 41 రోజులు అయ్యప్ప స్వామిని ఆరాధిస్తూ ఆదివారం ఉదయం పంచముఖ ఆంజనేయ స్వామి సన్నిధానంలో ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించి ఇరుముడ్లు కట్టుకొని శబరిమలై అయ్యప్ప దర్శనం, మకర జ్యోతి దర్శనానికై బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి అంజి, పి.శ్రీనివాసులు, చంద్ర, మహేష్, ముని, మణి, బాబు, అశోక్, విష్ణు, లోకి, కౌశిక్, మిథున్,భక్తులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని నాయనిపల్లి , కల్లూరు పంచాయితీలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ సీడ్స్ బోర్డు రమేష్ రెడ్డి మాట్లాడుతు నిరంతరం దేశ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో పథకాలతో ప్రజలు ఆదుకుంటుందని కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్న నిధుల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రత్నమ్మ, ఈఓఆర్డి శివన్న, సుబ్రమణ్యం, బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి ,నాయకులు బద్రి, గోవిందరెడ్డి, నాగభూషణ, తదితరులు పాల్గొన్నారు.

గంటాపురంలో గంగమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బత్తలపల్లి:బత్తలపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం గంగమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం పురోహితుడు కోమందూరు అమర్నాథ్ అమ్మవారికి జలాభిషేకం, నేయాభిషేకం,పసుపు కుంకమ అర్చన చేసి, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ఆవరణ అన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు భారీగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారుఅనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జాంపుల అప్పస్వామి,చంద్ర,నాగభూషణ,బొమ్మినేని అప్పస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెస్ రాజుకు అభినందనలు తెలియజేసిన ఎస్సీ సెల్ అంజి

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండలం పరిధిలో గల హనకనహళ్ గ్రామానికి చెందిన జిల్లా ఎస్సీ సెల్ ప్రజాప్రతినిధి అంజి బాబు ఆదివారం ఎమ్మెస్ రాజుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా దుర్మార్గపు పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పై దమనకాండను నిరశిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 25 పార్లమెంట్ నియోజకవర్గంల్లో ప్రతిఘటన సదస్సులు, దళిత సమరభేరి ర్యాలీలు, దళిత శంఖారావం, సమ్మేళనం, సభలు, చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర నిర్వహించారు. 47 కేసులు పెట్టినా అంకితభావంతో పార్టీని, కోసం పనిచేస్తూ, దళితులపై చేస్తున్న దాడులను, ఖండిస్తూ, వైకాపా చేస్తున్నటువంటి, అరాచకాలను, నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్తు, ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తూ రాజన్నకు ధన్యవాదాలు తెలియజేశారు. అంతే కాకుండా టిడిపి అధికారంలోకి వస్తుందని దళితుల జీవితాలు, నిరుద్యోగ జీవితాలు, మా భవిష్యత్తు బాబు షూటీ అని ప్రచారం చేస్తున్న రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులుగా ఐదు సంవత్సరాలు ధిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఎమ్మెస్ రాజుకి అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశామన్నారు.

రాష్ట్రానికి పట్టిన కీడుతోలగాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: రాష్ట్ర టీడీపీ పార్టీ పిలుపు మరియు ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు భోగి పండుగ సందర్భంగా వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ, రాష్ట్రానికి పట్టిన కీడు తొలగాలి ఏపీ వెలగాలి కోరుతూ టీడీపీ శ్రేణులుతో కలిసి వివిధ సమస్యలుకు సంబంధించిన కర్ర పత్రాలను భోగి మంటలో వేసి, దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తుమ్మల మనోహర్ మాట్లాడుతూ అధిక పన్నులు, కరెంట్ బిల్లులు బాదుడే బాదుడు, రోడ్లపై గుంతలు, జాబ్ క్యాలెండర్ ప్రకటించక పోవడం,ప్రజలను, మహిళలను యువతను, రైతులను నట్టేట ముంచారని ఆరోపించారు. కనీసం రోడ్డుపై గుంతలు పూడ్చలేకపోవడంతో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతుంటే కూడా పట్టించుకోలేని పరిస్థితిలో ముఖ్యమంత్రి జగన్ పరిపాలన చేయడం చాలా దౌర్భాగ్యమన్నారు. భోగి మంటలతో రాష్ట్రానికి పట్టిన కీడు పోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చికెన్ తిరుపాలు, యం.నారాయణస్వామి, గడ్డం మోహన్,రామయ్య, కూచు సురేష్, వెంకటనాయుడు,నందా, అమీర్,కిష్టప్ప, గాజుల చంద్ర,దాదు, కృష్ణ, అబ్దుల్ రజాక్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు'...మైనాస్వామి

విశాలాంధ్ర-గోరంట్ల: దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాకతో శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి లోని వీరభద్రాలయ ఖ్యాతి విశ్వవ్యాప్తం కానున్నదని చరిత్రకారుడు మైనాస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.16వ తేదీన పాలసముద్రం సమీపంలోని 'నాసిన్ సంస్థ' ప్రారంభోత్సవం చేయడానికి వస్తున్న ప్రధాని లేపాక్షి ని సందర్శించునున్నట్టు తెలిసి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నానన్నారు. లేపాక్షి వీరభద్రాలయాన్ని సందర్శించాలని ప్రధానికి విన్నవిస్తూ లేఖతో పాటు నేను రాసిన పరిశోధనాత్మక పుస్తకం "ఆర్కిటెక్చర్ అండ్ ఆర్ట్ ఆఫ్ విజయనగర లేపాక్షి" ప్రధానికి గతంలో పంపడం జరిగిందన్నారు. ప్రధాని రాకతో లేపాక్షి ప్రభ నలుదిశల వ్యాపించడమే కాకుండా,వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి కూడా దోహదం కాగలదని చరిత్రకారుడు మైనాస్వామి అభిలషించారు. తన విజ్ఞప్తిని మన్నించి లేపాక్షి సందర్శనకు వస్తున్న ప్రధాని మోడీకి చరిత్రకారుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లేపాక్షి పుస్తకం తెలుగులోనే కాకుండా కన్నడ మరియు ఆంగ్లము భాషల్లో తీసుకొని వచ్చారనీ వివరించారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో

విశాలాంధ్ర-ముదిగుబ్బ : వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి విచ్చేసిన వాహనానికి రామస్వామి తాండ, గుడ్డం పల్లి పంచాయతీ గ్రామంలో గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ నాయుడు, జిల్లా జనరల్ సెక్రెటరీ బూదిలి సుదర్శన్ ధర్మవరం అసెంబ్లీ కరీంనగర్ గోపాల్ రెడ్డి తాడిమర్రి మండల అధ్యక్షుడు పోతులయ్య పుల్లప్ప కోఆర్డినేటర్ ఓబులేసు, మండల స్థాయి అధికారులు వీకసిత్ భారత్ సంకల్పయాత్ర అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-ఎన్ పి కుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను తెదేపా నాయకులు ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్ లో విజేతకు రూ.20 వేలు, రన్నరప్ కు రూ.10 వేలు బహుమతులను ప్రధానం చేయనున్నట్లు తెదేపా మండల ప్రధాన కార్యదర్శి వంకమద్ది నరసింహులు, తెదేపా నాయకులు అంజనప్ప నాయుడు, దండే గంగశేఖర్, దండే రవి లు వివరించారు. కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ జరుగుతున్న టోర్నమెంటులో పది టీం లు పాల్గొంటున్నట్లు వివరించారు. ప్రశాంత వాతావరణంలో క్రికెట్ పోటీలు జరిగే విధంగా అన్ని టీమ్ ల సభ్యులకు మండల తెదేపా నాయకులు వివరించారు.

మకర సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామిడి: భోగ భాగ్యాల భోగి, మకర సంక్రాంతి పర్వదినాలు ప్రతి ఇంటా భోగ భాగ్యాలతో పాటు సుఖసంతోషాలను కలిగించాలని అనంతపురం పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ పెద్ద పండుగగా పేరొంది ప్రతి తెలుగు లోగిళ్లలో భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాల పేరిట మూడు రోజులపాటు ఆనందోత్సాహాల మధ్య తెలుగు ప్రజలంతా జరుపుకునే మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా గుంతకల్ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.

అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర - యాడికి : యాడికి మండల పరిధిలోని పెద్ద పేట గ్రామంలో అయోధ్య రాముని అక్షింతలను టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయోధ్య రాముని అక్షింతలను గ్రామంలోని రామాలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి అక్షింతలను, అయోధ్య రామాలయ ఫోటోలను పంపిణీ చేస్తూ రామాలయ విశిష్టతను గ్రామస్తులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద పేట గ్రామస్తులు పాల్గొన్నారు.